https://epaper.manasamajam.com Contact No. 9989788438, 9505285656

# మన సమాజం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

Truth towards the Society

చైర్మెన్ : పార్వతి సురేష్ కుమార్ ఎడిటర్ : పార్వతి రాజేష్ కుమార్

సంపుటి : 01 సంచిక : 335 శనివారం 21-2-2026 పేజీలు : 4



రిపోర్టర్స్ కావలెను

మన సమాజం
Truth towards the Society

మన సమాజం తెలుగు డిజిటల్ దినపత్రికలో
నిఖార్సైన జర్నలిస్టుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు, కథనాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలని కోరుకుంటున్నారా?
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలల్లో పనిచేసేందుకు విలేఖరులు కావలెను...
మీ కలాలకు పదును పెట్టండి.

సంప్రదించవలసిన నెంబర్లు
9989788438, 9505485656.


# తెలంగాణలో ఏఐ స్టార్టప్ విలేజ్

## హైదరాబాద్‌లో ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేసేందుకు సిద్ధం

**భారత్.. ఏఐ పవర్‌హౌస్‌గా మారాలి**

**కేంద్రంలో ఏఐకి మంత్రిత్వ శాఖ ఉండాలి**

**మానవ పరిణామ క్రమంలో ఏఐ..శక్తిమంతమైన మలుపు: సీఎం రేవంత్**

**ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో రేవంత్ ప్రసంగం**

**డిజిటల్ గవర్నెన్స్‌లో తెలంగాణ రోల్ మోడల్: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20**

తెలంగాణలో ఏఐ స్టార్టప్ విలేజ్, హైదరాబాద్‌లో ఏఐ వార్‌రూమ్ ఏర్పాటు చేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో భారత్ పవర్ హౌస్‌గా మారాలని ఆకాంక్షించారు. కేంద్రంలో ఏఐ కోసం ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపర మైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని తెలిపారు. శుక్రవారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో 'ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో సీఎం రేవంత్ కీలక ప్రసంగం చేశారు. దేశ, విదేశాల నుంచి విచ్చేసిన విధానకర్తలు, సాంకేతిక నిపుణులు, పారిశ్రామిక దిగ్గజాలనుద్దేశించి ప్రసంగించారు. "మానవజాతి సాధించిన అత్యున్నత ఆవిష్కరణ కృత్రిమ మేధ (ఏఐ). గతంలో నిప్పును కనుగొన్నప్పుడు, చక్రాన్ని ఆవిష్కరించినప్పుడు, పారిశ్రామిక విప్లవం వచ్చినప్పుడు ప్రపంచం ఎలాంటి పెను మార్పులకు లోనైందో.. ఇప్పుడు ఏఐ వల్ల కూడా అలాంటి పరివర్తనాత్మక క్షణాలను మనం చూస్తున్నాం" అని అన్నారు. విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చేశాయో ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని పేర్కొన్నారు. ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ మాత్రమే కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపు అని తెలిపారు. మును పటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించగలదని, నిర్ణయాలు తీసుకోగలదని చెప్పారు.

**జమనిషి మేధస్సుకే సవాల్..**

"గతంలోని ఆవిష్కరణలు మనిషి శారీరక శ్రమను తగ్గిస్తే, ఏఐ నేరుగా మనిషి మేధస్సుకే సవాల్ విసురుతోంది. స్వయం ప్రతిపత్తి, నిర్ణయాధికారం కలిగిన ఏఐ.. రోబోటిక్స్‌కు తోడైతే అద్భుతాలు సృష్టిస్తుంది" అని సీఎం రేవంత్ అన్నారు. ఏఐతో పోటీ పడటంలో ప్రపంచం ఇప్పటికే బిజీ అయిపోయిందని, కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని పేర్కొన్నారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ... ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని అన్నారు. ౢసవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.

మిగతా 2లో...

# భారత్‌కు ఊరట

**రొయ్యల ఎగుమతులకు బూస్ట్**

**వస్త్ర ఎగుమతుల్లో బంగ్లాతో పోటీ**



**న్యూయార్క్:**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలను ఆ దేశ సుప్రీంకోర్టు కొట్టివేయటంతో భారత్‌కు ఊరట లభించనుంది. సుప్రీంకోర్టు నిర్ణయంతో దాదాపు 55 శాతం భారత ఎగుమతులపై ప్రస్తుతం ఉన్న 18 శాతం సుంకాల భారం 3 శాతానికి తగ్గుతుందని భావిస్తున్నారు. నిన్నమొన్నటి వరకు భారత ఎగుమతులపై 50 శాతంగా ఉన్న సుంకాలను ట్రంప్ సర్కార్ ఇటీవలే 18 శాతానికి కుదించింది. అమెరికా సుప్రీంకోర్టు తాజా తీర్పుతో దాదాపు 55 శాతం భారత ఎగుమతులపై సుంకాల పోటు 3 శాతానికి తగ్గనుంది. మన దేశం నుంచి అమెరికాకు జరిగే ఎగుమతుల్లో విలువపరంగా దాదాపు 40 శాతం వాటా ఉన్న స్మార్ట్‌ఫోన్లు, ఔషధాలు, పెట్రోలియం ఉత్పత్తులపైనా సుంకాల పోటు పూర్తిగా తగ్గనుంది. ఈ తీర్పుతో మన దేశం నుంచి అమెరికాకు ఎగుమతి చేసే టెక్స్‌టైల్, రత్నాభరణాలు, తోలు ఉత్పత్తులు, మత్స్య ఎగుమతులకు కూడా ప్రయోజనం చేకూరనుంది. ఆంధ్రప్రదేశ్ నుంచి జరిగే రొయ్యల ఎగుమతులకూ పెద్ద ఊరట లభించనుంది. అయితే దుస్తులు, వస్త్రాల ఎగుమతుల్లో చైనా, బంగ్లాదేశ్‌ల నుంచి మాత్రం గట్టి పోటీ ఎదురు కానుంది. సుంకాల చెల్లవని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా, కొన్ని భారత ఎగుమతులపై మాత్రం సుంకాల పోటు తప్పదని తెలుస్తోంది. ముఖ్యంగా స్టీల్, అల్యూమినియం, ఆటోమొబైల్ విడిభాగాల దిగుమతులపై అమెరికా 25 నుంచి 50 శాతం సుంకాలు విధించనుంది. అమెరికా జాతీయ ప్రయోజనాలకు ముప్పు అనే పేరుతో ట్రంప్ కొన్ని రంగాలకు చెందిన వస్తువుల దిగుమతులపై ఈ సుంకాల భారం మోపారు. ప్రస్తుత తీర్పులో అమెరికా సుప్రీంకోర్టు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోలేదు. ఈ పరిధిలోకి వచ్చే భారత ఎగుమతులు దాదాపు 800 కోట్ల డాలర్ల వరకు ఉంటాయని పరిశ్రమల వర్గాల అంచనా. ఇటీవల కుదిరిన తాత్కాలిక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంతో అమెరికా మన ఎగుమతులపై విధించిన సుంకాలను 18 శాతానికి తగ్గించింది. ట్రంప్ సుంకాలను రద్దు చేస్తున్నట్లు అమెరికా సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించిన వెంటనే యూఎస్ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లోంచి లాభాల్లోకి మళ్లాయి. ఒక దశలో ఎస్ అండ్ పీ 500 సూచీ 0.7 శాతం, నాస్‌డాక్ 1.2 శాతం, డౌజోన్స్ 0.60 శాతం పెరిగాయి. యూరప్ మార్కెట్లు సైతం లాభాల్లో ముగిశాయి. వచ్చే సోమవారం భారత స్టాక్ సూచీలూ భారీ లాభాలను నమోదు చేసే అవకాశాలున్నాయి.

# ఏపీ కోసమే గోదావరిలో ఎత్తిపోతలు బంద్

**గోదావరి నీళ్లను చంద్రబాబుకు గురుదక్షిణగా ఇచ్చేస్తున్న సీఎం: హరీశ్**



**వరంగల్, సిద్దిపేట ఫిబ్రవరి 20**

కృష్ణా, గోదావరి జలాల వినియోగంలో, ఏపీ జలదోపిడీని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గోదావరి నదిలో నీటి ప్రవాహం ఉన్నప్పటికీ దేవాదుల ప్రాజెక్టు వద్ద గోదావరి జలాలను రాష్ట్ర ప్రభుత్వం ఎత్తిపోయడం లేదని ఆరోపించారు. గోదావరి నీళ్లను గురువు చంద్రబాబుకు సీఎం రేవంత్ రెడ్డి ధారాదత్తం చేస్తున్నారంటూ ధ్వజమెత్తారు. హనుమకొండ జిల్లా దేవన్నపేటలోని దేవాదుల ఫేజ్-3 మోటార్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. సమ్మక్క బ్యారేజీ వద్ద 16వేల క్యూసెక్కుల ప్రవాహం ఉన్నప్పటికీ రైతుల అవసరాల తీర్చేందుకు నీటిని ఎందుకు ఎత్తిపోయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భీంఘన్‌పూర్ రిజర్వాయర్ వద్ద 2,160 క్యూసెక్కులు ఎత్తిపోసుకునే అవకాశం ఉన్నా 1700 క్యూసెక్కులే లిఫ్టు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పది మోటార్లు ఉంటే ఐదు మోటర్లే ఎందుకు రన్ చేస్తున్నారని ప్రశ్నించారు. బడ్జెట్‌లో చెప్పిన 12 లక్షల ఎకరాల ఆయకట్టు లక్ష్యం ఏమైందని, రెండేళ్లలో ఎన్ని ఎకరాలకు సాగు నీరు అందించారో మంత్రి ఉత్తమ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గోదావరి నీళ్లను చంద్రబాబుకు గురుదక్షిణగా వదులుతున్నారని ఆరోపించారు. ఇక, సిద్దిపేటలో పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న హరీశ్‌రావు.. కాంగ్రెస్ చెప్పిన ఎస్సీ, బీసీ, రైతు డిక్లరేషన్లన్నీ ఉత్తమాటలేనని ధ్వజమెత్తారు. ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా ఈసారైనా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# అసెంబ్లీలోనూ పూలే విగ్రహం పెట్టాల్సిందే..

**బడ్జెట్‌లో బీసీలకు రూ.20 వేల కోట్లు కేటాయించాలి: కవిత**




**ఖైరతాబాద్, ఫిబ్రవరి 20**

తమ పోరాటం వల్లే ట్యాంక్‌బండ్ సమీపంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఇది పాక్షిక విజయమేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అసెంబ్లీలోనూ పూలే విగ్రహం పెట్టే వరకు ప్రభుత్వంతో పోరాడుతామని, వారు పెట్టకపోతే జాగృతి అధికారంలోకి వచ్చాక పెడతామని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ నెకట్లెసరోడ్ రోటరీ చౌరస్తాలోని లేక్ వ్యూపార్కులో జరుగుతున్న పూలే విగ్రహ ప్రతిష్ఠ పనులను కవిత పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ జాగృతి రెండున్నరేళ్లుగా అసెంబ్లీలో పూలే విగ్రహ ఏర్పాటు కోసం పోరాడుతోందని, ఇక్కడ విగ్రహ ఏర్పాటు సైతం తమ కృషి ఫలితమేనని చెప్పారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించిన కాంగ్రెస్ వాటి అమలుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని సూచించారు. బడ్జెట్‌లో బీసీల సంక్షేమం కోసం రూ.20 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల్లో బీసీలను నియమించాలన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఏర్పాట్ల కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి తెలంగాణ జాగృతి వినతులు ఇచ్చిందని, ప్రస్తుత ప్రభుత్వం అనుమతినిస్తే తామే ఖర్చులు భరించి ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# కర్రెగుట్టల్లో పేలిన ఐఈడీ

**సీఆర్పీఎఫ్ జవాన్‌కు తీవ్ర గాయాలు**



**వెంకటాపురం, ఫిబ్రవరి 20**

కర్రెగుట్టల్లో మందుపాతర పేలి ఓ జవాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో శుక్రవారం ఈ ఘటన జరిగింది. పేలుడులో సీఆర్పీఎఫ్-39 బెటాలియన్‌కు చెందిన నవజీత్ పాఠక్‌కు తీవ్రగాయాలయ్యాయి. దీంతో ఆయనను వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హెలికాప్టర్‌లో వరంగల్‌కు తరలించినట్లు తెలిసింది. ఆపరేషన్ కగార్-2 పేరుతో కేంద్ర బలగాలు మూడు రోజులుగా కర్రెగుట్టల్లో విస్తృత కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా ఇప్పటికే వాజేడు మండలంలోని మురుమూరు గ్రామంలో సీఆర్పీఎఫ్ బేస్‌క్యాంపును ఏర్పాటు చేశారు. మురుమూరు బేస్‌క్యాంపు నుంచి వెంకటాపురం మండలంలోని గుట్టలపై ఉన్న పామునూరు వరకు 10కి.మీ. రోడ్డును నిర్మించి మరో బేస్‌క్యాంపును నెలకొల్పారు. పామునూరు నుంచి జెల్లా, డోలి, తడపల వరకు ఇంకొక క్యాంపును ఏర్పాటు చేయాలనే యోచనతో గుట్టలపై రోడ్డు నిర్మిస్తున్నారు.

# క్వాంటమ్.. కేరాఫ్ ఏపీ!

**అమరావతిలో దేశంలోనే తొలి క్వాంటమ్ ఏఐ వర్సిటీ**

**క్వాంటమ్ ఏఐ సెంటర్, టాలెంట్ హబ్ ఏర్పాటు**

**విద్యాసంస్థల్లో ఏఐ అకాడమీలు.. ప్రతి విద్యార్థికీ ఏఐ ట్యూటర్**

**క్వాంటమ్, సైబర్ సెక్యూరిటీలో లక్ష మందికి శిక్షణ**

**ఏఐ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు సమక్షంలో ఎంవోయూలు**

**క్రియేటర్ ఎకానమీ సెంటర్‌గా ఏపీ.. యువ టెకీలు మా బలం**

**సమ్మిట్‌లో దిగ్గజ పారిశ్రామికవేత్తలతో చంద్రబాబు భేటీ**




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20**

ప్రపంచ భవిష్యత్ టెక్నాలజీ రంగంలో నవ్యాంధ్రను అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా హస్తిన వేదికగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. క్వాంటమ్ టెక్నాలజీ అనగానే ముందుగా ఆంధ్రప్రదేశ్ పేరే వినిపించేలా రాష్ట్రాన్ని క్వాంటమ్ ఏఐ హబ్‌గా తీర్చిదిద్దేందుకు రాజధాని అమరావతిలో దేశంలోనే తొలి క్వాంటమ్ ఏఐ యూనివర్సిటీ క్యాంపస్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణానికి ఇప్పటికే శంకుస్థాపన చేసిన రాష్ట్రప్రభుత్వం... దానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తేవడానికి, రాష్ట్రంలో ఏఐ క్వాంటమ్ ఎకోసిస్టమ్‌ను పెంపొందించడానికి ఏడు కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది. ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు సమక్షంలో ఐబీఎం సహా వివిధ ప్రముఖ సంస్థలతో ఈ ఒప్పందాలు కుదిరాయి. అమరావతిలో క్వాంటమ్ ఏఐ సెంటర్, అంతర్జాతీయ క్వాంటమ్ నిపుణులుగా తీర్చిదిద్దేందుకు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్, ఉన్నత విద్యాసంస్థల్లో ఏఐ అకాడమీల ఏర్పాటు, క్వాంటమ్ కంప్యూటింగ్, ఏఐ, సైబర్ సెక్యూరిటీలో లక్ష మంది యువతకు శిక్షణ... అంశాలపై ఒప్పందాలు కుదుర్చుకుంది.

మిగతా 2లో...

# డిజిటల్ గవర్నెన్స్‌లో తెలంగాణ రోల్ మోడల్

**- ఏఐ, క్వాంటం కంప్యూటింగ్‌తో విప్లవాత్మక మార్పులు**

**- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో మంత్రి దుద్దిళ్ల**

**న్యూఢిల్లీ/ హైదరాబాద్, ఫిబ్రవరి 20**

కొత్త పుంతలు తొక్కుతున్న డిజిటల్ గవర్నెన్స్‌లో దేశానికే తెలంగాణను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతున్నట్లు ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటం కంప్యూటరింగ్‌తో విప్లవాత్మక మార్పులొస్తాయని, తద్వారా సామాన్యుడికి చెంతకు అత్యాధునిక సాంకేతికత చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'తెలంగాణ రైజింగ్ - 2047'లో టెక్నాలజీయే కీలకమని న్యూఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ - 2026'లో భాగంగా శుక్రవారం ప్రత్యేక చర్చా కార్యక్రమంలో ఆయన చెప్పారు. ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, బ్లాక్ చెయిన్ వంటి 'కటింగ్ ఎడ్జ్' సాంకేతికతలను సాఫ్ట్‌వేర్లుగా మాత్రమే కాక సామాన్యుడి జీవితాల్లో మార్పు తెచ్చే 'పరివర్తన సాధనాలు (ట్రాన్స్‌ఫా ర్మేషన్ టూల్స్)' గా మారుస్తున్నామన్నారు. 'సాంకేతిక ఫలాలు కేవలం ఒక వర్గానికి, ప్రాంతానికి పరిమితం కాకూడదు. అందుకే 'ఏజెంటిక్ ఏఐ' ద్వారా ప్రతి ఒక్కరికీ సేవలు అందేలా చూస్తున్నాం. ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, ఐకం (ఏఐకేపీఎం), భూ భారతి వంటి సంస్కరణలు డిజిటల్ రంగంలో తెలంగాణ బ్రాండ్‌ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయి' అని మంత్రి దుద్దిళ్ల తెలిపారు. కేవలం ఐటీకే పరిమితం కాకుండా.. వ్యవసాయం, ఆరోగ్యం, క్లీన్ ఎనర్జీ, విపత్తు నిర్వహణ రంగాల్లోనూ ఏఐని విస్తృతంగా వినియోగిస్తున్నట్లు తెలిపారు.



# క్వాంటమ్.. కేరాఫ్ ఏపీ!

**అమరావతిలో దేశంలోనే తొలి క్వాంటమ్ ఏఐ వర్సిటీ**

**క్వాంటమ్ ఏఐ సెంటర్, టాలెంట్ హబ్ ఏర్పాటు**

**విద్యాసంస్థల్లో ఏఐ అకాడమీలు.. ప్రతి విద్యార్థికీ ఏఐ ట్యూటర్**

**క్వాంటమ్, సైబర్ సెక్యూరిటీలో లక్ష మందికి శిక్షణ**

**ఏఐ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు సమక్షంలో ఎంవోయూలు**

**క్రియేటర్ ఎకానమీ సెంటర్‌గా ఏపీ.. యువ టెకీలు మా బలం**

**సమ్మిట్‌లో దిగ్గజ పారిశ్రామికవేత్తలతో చంద్రబాబు భేటీ**




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 ప్రపంచ భవిష్యత్ టెక్నాలజీ రంగంలో నవ్యాంధ్రను అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా హస్తిన వేదికగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. క్వాంటమ్ టెక్నాలజీ అనగానే ముందుగా ఆంధ్రప్రదేశ్ పేరే వినిపించేలా రాష్ట్రాన్ని క్వాంటమ్ ఏఐ హబ్‌గా తీర్చిదిద్దేందుకు రాజధాని అమరావతిలో దేశంలోనే తొలి క్వాంటమ్ ఏఐ యూనివర్సిటీ క్యాంపస్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణానికి ఇప్పటికే శంకుస్థాపన చేసిన రాష్ట్రప్రభుత్వం... దానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తేవడానికి, రాష్ట్రంలో ఏఐ క్వాంటమ్ ఎకోసిస్టమ్‌ను పెంపొందించడానికి ఏడు కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది. ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు సమక్షంలో ఐబీఎం సహా వివిధ ప్రముఖ సంస్థలతో ఈ ఒప్పందాలు కుదిరాయి. అమరావతిలో క్వాంటమ్ ఏఐ సెంటర్, అంతర్జాతీయ క్వాంటమ్ నిపుణులుగా తీర్చిదిద్దేందుకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఉన్నత విద్యాసంస్థల్లో ఏఐ అకాడమీల ఏర్పాటు, క్వాంటమ్ కంప్యూటింగ్, ఏఐ, సైబర్ సెక్యూరిటీలో లక్ష మంది యువతకు శిక్షణ... అంశాలపై ఒప్పందాలు కుదుర్చుకుంది. ఆ వివరాలు..

**దేశంలోనే తొలి క్వాంటమ్ ఏఐ వర్సిటీ..**

రాజధాని అమరావతిలో దేశంలోనే తొలి క్వాంటమ్ ఏఐ యూనివర్సిటీ క్యాంపస్ ఏర్పాటుపై నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ష?ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఈఎల్ఐటీ)తో రాష్ట్రప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ క్యాంప్‌సలో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం నిధులు సమకూర్చుతుంది. 10 ఎకరాల భూమి, క్వాంటమ్ హార్డ్‌వేర్‌ను రాష్ట్రం సమకూర్చాల్సి ఉంటుంది. కార్యక్రమంలో కేంద్ర ఐటీ శాఖ కార్యదర్శి ఎస్.కృష్ణన్, ఎన్ఐఈఎల్ఐటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మదన్ మోహన్ త్రిపాఠి, కంట్రోలర్ జనరల్ డాక్టర్ అలోక్ త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

**క్వాంటమ్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్**

అమరావతిలో క్వాంటమ్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేసేందుకు యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్ (యూనీసీసీ)తో రాష్ట్రప్రభుత్వం అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. అమరావతి క్వాంటమ్ వ్యాలీలో ఈ ఏడాది చివరి నాటికి క్వాంటమ్ ఏఐ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని ఎంవోయూలో పేర్కొన్నారు. ఒప్పంద కార్యక్రమంలో యూఎన్ఐసీసీ డైరెక్టర్ సమీర్ చౌహాన్, ఆ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

**అమరావతిలో వైజర్ టాలెంట్ హబ్..**

వాషింగ్టన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్టెమ్, ఎంట్రపెన్యూర్‌షిప్ అండ్ రిసెర్చ్ (వైజర్) సంస్థ భాగస్వామ్యంతో అమరావతి క్వాంటమ్ వ్యాలీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో పాటు టాలెంట్ హబ్‌ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. తాజా ఒప్పందంతో ఈ ఏడాది చివరి నాటికి 3.50 లక్షల మంది, 2027 నాటికి 6 లక్షల మందికి ఏఐ క్వాంటమ్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. భవిష్యత్తులో 35 లక్షల మందికి శిక్షణ ఇవ్వడమే ఈ ఒప్పంద లక్ష్యం. కాగా, ఏపీలోని 50కి పైగా ఉన్నతవిద్యా సంస్థలో ఏఐ అకాడమీలు, ఏఐ శాండ్‌బాక్స్ ఏర్పాటు చేసేందుకు కాలిబో ఏఐ సంస్థతో రాష్ట్రప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. అలాగే క్వాంటమ్ కంప్యూటింగ్, ఏఐ, సైబర్ సెక్యూరిటీలో వచ్చే 3-5 ఏళ్లలో రాష్ట్రంలోని లక్ష మంది యువతకు శిక్షణ ఇచ్చేలా రాష్ట్రప్రభుత్వం ఐబీఎంతో ఎంవోయూ కుదుర్చుకుంది. కార్యక్రమానికి ఐబీఎం ఇండియా ఎండీ సందీప్ పటేల్, ఆ సంస్థ దక్షిణాసియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాలాజీ, ఐబీఎం రిసెర్చ్ ల్యాబ్స్ డైరెక్టర్ అమిత్.. తదితరులు హాజరయ్యారు.

**రాష్ట్రవ్యాప్త ఏఐ టెక్ హబ్..**

ఐదంచెల 'స్వదేశీ ఏఐ స్టాక్' ఆధారంగా రాష్ట్ర స్థాయి ఏఐ టెక్ హబ్‌నిర్మించేలా భారత్‌జెన్, నెఎక్స్‌టీజెన్, ఐబీఎంతో రాష్ట్రప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా ప్రభుత్వంలోని వివిధ సంస్థలకు సేవలందించడంతోపాటు 22 భారతీయ భాషలను అనుసంధానించే ప్లాట్‌ఫామ్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. భారత్‌జెన్ సీఈవో రిషిబాల్, ప్రతినిధి రామకృష్ణన్, నెఎక్స్‌టీ జెన్ సీఈవో రాజగోపాల్, ఐబీఎం రిసెర్చ్ ల్యాబ్స్ డైరెక్టర్ అమిత్ సింఘీ పాల్గొన్నారు.

**ప్రతి విద్యార్థికీ ఏఐ ట్యూటర్..**

పాఠశాల విద్యార్థులకు ఏఐ ట్యూటర్ ఏర్పాటు అంశంపై ఐఐటీ మద్రాస్, బోధన్ ఏఐతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల కోసం ఏఐ ట్యూటర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చేలా ఈ ఎంవోయూ కుదిరింది. ఈ ట్యూటర్ ఉపాధ్యాయులకు సహాయకారిగా ఉంటూ, విద్యార్థులకు వ్యక్తిగత శిక్షణ అందిస్తుంది. ఈ కార్యక్రమంలో ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామ కోటి, ప్రొఫెసర్ మితేశ్ పాల్గొన్నారు.

# తెలంగాణలో ఏఐ స్టార్టప్ విలేజ్

## హైదరాబాద్‌లో ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేసేందుకు సిద్ధం

**భారత్.. ఏఐ పవర్‌హచి?సగా మారాలి**

**కేంద్రంలో ఏఐకి మంత్రిత్వ శాఖ ఉండాలి**

**మానవ పరిణామ క్రమంలో ఏఐ..శక్తిమంతమైన మలుపు: సీఎం రేవంత్**

**ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో రేవంత్ ప్రసంగం**

**డిజిటల్ గవర్నెన్స్‌లో తెలంగాణ రోల్ మోడల్: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20**

తెలంగాణలో ఏఐ స్టార్టప్ విలేజ్, హైదరాబాద్‌లో ఏఐ వార్‌రూమ్ ఏర్పాటు చేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో భారత్ పవర్ హౌస్‌గా మారాలని ఆకాంక్షించారు. కేంద్రంలో ఏఐ కోసం ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపర మైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని తెలిపారు. శుక్రవారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో 'ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో సీఎం రేవంత్ కీలక ప్రసంగం చేశారు. దేశ, విదేశాల నుంచి విచ్చేసిన విధానకర్తలు, సాంకేతిక నిపుణులు, పారిశ్రామిక దిగ్గజాలనుద్దేశించి ప్రసంగించారు. "మానవజాతి సాధించిన అత్యున్నత ఆవిష్కరణ కృత్రిమ మేధ (ఏఐ). గతంలో నిప్పును కనుగొన్నప్పుడు, చక్రాన్ని ఆవిష్కరించినప్పుడు, పారిశ్రామిక విప్లవం వచ్చినప్పుడు ప్రపంచం ఎలాంటి పెను మార్పులకు లోనైందో.. ఇప్పుడు ఏఐ వల్ల కూడా అలాంటి పరివర్తనాత్మక క్షణాలను మనం చూస్తున్నాం" అని అన్నారు. విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చేశాయో ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని పేర్కొన్నారు. ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ మాత్రమే కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపు అని తెలిపారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించగలదని, నిర్ణయాలు తీసుకోగలదని చెప్పారు.

**జమనిషి మేధస్సుకే సవాల్..**

"గతంలోని ఆవిష్కరణలు మనిషి శారీరక శ్రమను తగ్గిస్తే, ఏఐ నేరుగా మనిషి మేధస్సుకే సవాల్ విసురుతోంది. స్వయం ప్రతిపత్తి, నిర్ణయాధికారం కలిగిన ఏఐ.. రోబోటిక్స్‌కు తోడైతే అద్భుతాలు సృష్టిస్తుంది" అని సీఎం రేవంత్ అన్నారు. ఏఐతో పోటీ పడటంలో ప్రపంచం ఇప్పటికే బిజీ అయిపోయిందని, కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని పేర్కొన్నారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ... ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని అన్నారు. ్యసవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. సెమీ కండక్టర్ చిప్ తయారీ, జీపీయూ సామర్థ్యాలు, డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ వినియోగం, ఏఐ ప్లాట్‌ఫాంలు, అప్లికేషన్లలో భారత్ స్పష్టమైన వ్యూహంతో ముందుకు సాగాలని సూచించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూం నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని ప్రకటించారు.

**ఏఐ యూనివర్సిటీని స్థాపించాలి..**

ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని భారత్‌లో స్థాపించాలని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రానికి సూచించారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై నెలకొంటున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ.. కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించే అవకాశం ఉందన్నారు. అయితే, సరైన రీ-స్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐతో సృష్టించే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని పేర్కొన్నారు. యువతను ఏఐ ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలన్నారు. స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే 'ఏఐ స్టార్టప్ విలేజ్'ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశం చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రిని కోరారు. ఏఐ అభివృద్ధి సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా ్యసవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా ఉండాలన్నారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలన్నారు. ఈ మార్పు యుగంలో భారత్ నాయకత్వం వహించాల్సిన సమయం ఇదేనని స్పష్టం చేశారు. ఈ భారీ సదస్సును ఏర్పాటు చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు రేవంత్ అభినందనలు తెలిపారు.

# భారత ఎగుమతులకు మళ్లీ జోష్




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: ట్రంప్ ప్రతీకార సుంకాలను అమెరికా సుప్రీంకోర్టు కొట్టివేయడంతో భారత ఎగుమతులకు మళ్లీ జోష్ రానుంది. ముఖ్యంగా భారత్ నుంచి వస్త్రాలు, పలు రకాల వ్యవసాయ ఉత్పత్తులు, రొయ్యలు, రత్నాలు-ఆభరణాలు, వాహన విడిభాగాలు, యంత్ర పరికరాల పరిశ్రమలు, ఎగుమతి దారులకు ప్రయోజనం కలగనుంది. ప్రతీకార సుంకాల రద్దుతో అమెరికా మార్కెట్లో భారత ఉత్పత్తుల ధరలు తగ్గి, డిమాండ్ ఊపందుకునే అవకాశముంది. ప్రతీకార సుంకాల కొట్టివేతతో భారత ఉత్పత్తులపై అంతకుముందటి యాంటీ డంపింగ్, కౌంటర్ వెయిలింగ్, జాతీయ భద్రత ఆధారిత టారి?ఫలు కొనసాగనున్నాయి. సుమారు రూ.75.3 వేల కోట్ల (8.3 బిలియన్ డాలర్లు) విలువైన ఉత్పత్తులకు అవి వర్తించనున్నాయి. అమెరికాకు భారత మొత్తం ఎగుమతులు రూ.7.26 లక్షల కోట్ల (80 బిలియన్లు)లో.. పాత సుంకాలు వర్తించే ఉత్పత్తుల విలువ సుమారు 10.4శాతమే. ప్రతీకార సుంకాల తరహాలో కాకుండా.. ఆయా ఉత్పత్తులను, రకాలను బట్టి వేర్వేరుగా ఆ టాంఫలు వర్తిస్తాయి. ఆ టారఫలన్నీ కూడా ట్రంప్ సుంకాల కంటే చాలా తక్కువ. సగటున మొత్తం భారత ఉత్పత్తులపై సుంకాలు 3.3 శాతమే. అదే వాణిజ్య ఒప్పందం ఫ్రేమ్‌వర్క్‌పై ప్రకటన సందర్భంగా చెప్పిన సుంకాలు ఏకంగా 18శాతం కావడం గమనార్హం. డబ్ల్యూటీవోలో భారత్ సభ్యదేశం కావడంతో.. అమెరికా భారత్‌కు 'మోస్ట్ ఫేవర్డ్ నేషన్ (ఎంఎ?ఫఎన్)' హోదా ఇచ్చింది. దాని ప్రకారం చాలా ఉత్పత్తులపై టారి?ఫలు ఉండవు. కొన్నింటిపై మాత్రం ఉత్పత్తులు, వాటి ఉప ఉత్పత్తులకు విడివిడిగా ప్రత్యేక టారి?ఫలు వర్తిస్తాయి. భారత ఎగుమతుల్లో సగటున ఫార్మాపై 1.06, రసాయనాలపై 7, ఎలక్ష?ట్రానిక్స్‌పై 0.45, యంత్రాలు, కంప్యూటర్లపై 1.3, వస్త్రాలపై 9, ప్లాస్టిక్, కళాకృతులపై 8, రత్నాలు-ఆభరణాలపై 2.1, ఇనుము, ఉక్కుపై 5, ఖనిజాలు, పెట్రోలియం ఉత్పత్తులపై 7 వరకు పాత టారి?ఫలు ఉన్నాయి.


# వైసీపీ మహాపచారం

**- చెప్పులు, బూట్లు వేసుకుని శ్రీవారి పోస్టర్ల ప్రదర్శన - అసెంబ్లీ ప్రాంగణంలోనే కాదు.. మండలిలోనూ ఇదే తీరు**

**అమరావతి, ఫిబ్రవరి 20**

తిరుమల లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేయడమే కాదు.. కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామి పట్ల శాసనమండలిలోనూ వైసీపీ ఎమ్మెల్సీలు అపచారానికి పాల్పడ్డారు. చెప్పులు, బూట్లు ధరించి.. శ్రీవారి పోస్టర్లు, ప్లకార్డులు ప్రదర్శించారు. మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ నేతృత్వంలో వైసీపీ సభ్యులు శుక్రవారం నల్ల కండువాలు, నల్లబాడ్జీలు ధరించి.. అసెంబ్లీ నాలుగో గేటు వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు చెప్పులు, బూట్లు వేసుకునే.. శ్రీవారి పోస్టర్లు పట్టుకుని 'గోవిందా గోవిందా'.. 'చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలి' అంటూ నినాదాలు చేశారు. బ్యాడ్జీలు, పోస్టర్లు, బ్యానర్లతో అసెంబ్లీలోకి వచ్చేందుకు అనుమతి లేదంటూ మార్షల్స్ అడ్డు చెప్పారు. అయినా వారు వినకుండా ముందుకొచ్చేందుకు ప్రయత్నించారు. దీంతో.. గేటు మూసి వారి చేతుల్లోని స్వామి పోస్టర్లు, ప్లకార్డులను, బ్యానర్లను మార్షల్స్ స్వాధీనం చేసుకున్నారు. ఉదయం 10.07 గంటలకు మండలి సమావేశం మొదలవగా.. తిరుపతి లడ్డూ ప్రసాదం కల్తీపై ఎమ్మెల్సీ బల్లి కల్యాణ చక్రవర్తి.. ఇందాపూర్-హెరిటేజ్ సంస్థపై వైసీపీ సభ్యులు కుంభా రవిబాబు, తూమాటి మాధవ రావు, మంగమ్మ ఇచ్చిన వాయిదా తీర్మానాలను తిరస్కరిస్తున్నట్లు చైర్మన్ ప్రకటించి.. ప్రశ్నోత్తరాలు చేపట్టారు. అయితే వైసీపీ సభ్యులు లేళ్ల అప్పిరెడ్డి, హనుమంతరావు, రవిబాబు, వరుదు కల్యాణి, కల్పలత, రమేశ్ యాదవ్, విక్రాంత్ తదితరులు ఇందాపూర్ డెయిరీపై చర్చకు అనుమతించాలంటూ స్వామి ఫొటోలు, ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ చైర్మన్ పోడియంను చుట్టుముట్టారు. బూట్లు, చెప్పులతో స్వామి ఫొటోలు ప్రదర్శించడంపై మంత్రి పయ్యావుల కేశవ్, అధికార కూటమి సభ్యులు మండిపడ్డారు. 'వైసీపీ నేతలకు బుద్ధుందా? రాజకీయం కోసం దేవుడి ఫొటోలను సభలో ప్రదర్శించి, భక్తుల మనోభావాలను దెబ్బతీస్తారా? దేవుడిని రాజకీయాల్లోకి లాగే దుర్మార్గపు చర్య. వైసీపీ సభ్యులకు దేవుడంటే భయం లేదు.. నమ్మకమూ లేదు. విచక్షణ లేకుండా వారి నాయకుడు చెప్పినట్లు నడచుకుంటున్నారు.

# ప్రపంచీకరణ రథచక్రం వెనక్కేనా




మూడున్నర దశాబ్దాల చరిత్రను ఒక్కమాటలో చెప్పుకోవటం కష్టం. కానీ ఆ ఒక్కమాట చుట్టూనే ఎన్నో వివాదాలూ విమర్శలూ విరామం లేకుండా చెలరేగుతూనే ఉన్నాయి. అందరూ వింటున్న పదమే అది. తేలికగా అర్థమయినట్లూ అనిపిస్తుంది. అందరి అనుభవంలోనూ ఉన్నట్లూ కన్పిస్తుంది. కానీ హాస్యం వెనకాల లోతైన గాంభీర్యం దాక్కొన్నట్లుగా ఆ పదం సూచించే పరిణామం ఆషామాషీ అయినది కాదు. గ్లోబలైజేషన్‌గా మనందరమూ పిలిచే ఆ పదం 1990ల నుంచి విపరీతంగా ప్రాచుర్యంలోకి వచ్చినా, అప్పటి నుంచి ఇప్పటి వరకూ ప్రపంచ పరిణామాలన్నీ దాని కేంద్రంగానే జరుగుతూనే ఉన్నా.. ఆ పదం విస్తృతార్థంలోకి వెళ్లగలిగితే వెనుకటి యుగాలు కనపడతాయి. 1990ల్లో బలం పుంజుకుని 2000ల నుంచి రాటుతేలిన గ్లోబలైజేషన్‌తో మనకు తెలిసేది ఒక యుగం చరిత్రే. ప్రపంచం చూసిన అనేక గ్లోబలైజేషన్లలో అది ఒకటి మాత్రమే. మన అనుభవంలోని గ్లోబలైజేషన్ ఎంతో ప్రగాఢమైంది. కాదనలేం. అన్ని సంస్కృతులనూ అది రోడ్డురోలర్‌లాగా సమం చేసేస్తోంది. అలవాట్లలో, ఆకాంక్షల్లో, కట్టూబొట్టులో, వేషభాషల్లో, విశ్వసించే విలువల్లో ఏకత దిశగా మనుషులను పరుగులు పెట్టిస్తోంది. సొంత సంస్కృతులను కోల్పోతున్న వారిలో ఒక పట్టాన అర్థంకాని అశాంతికీ, అభద్రతకూ కారణమూ అవుతోంది. ఒక మార్పునకు అనుగుణంగా మనుషులు కుదురుకునే లోపలే మరో మార్పును గ్లోబలైజేషన్ వారి నెత్తిమీదకు తీసుకువస్తోంది. ఇవ్వాళ్టి ఉద్యోగం రేపు ఉంటుందో ఊడుతుందో తెలియదు. ఈ ఏడాది టెక్నాలజీ వచ్చే ఏడు బతికి బట్టకట్టగలదా? లేదా? అన్నది ఎవ్వరూ చెప్పలేరు. వ్యక్తులూ, కంపెనీలతో పాటు దేశాలూ ఎగుడుదిగుడులకు గురవుతున్నాయి. అందుకే డీగ్లోబలైజేషన్ కావాలంటూ దాన్ని వ్యతిరేకించే ధోరణులూ పెరుగుతున్నాయి. దేశాల మధ్య వాణిజ్యానికి అడ్డుగోడలు కట్టాలనే వాదనలూ ఎక్కువవుతున్నాయి.

మనుషుల రాకపోకలపై కట్టడులూ మొదలవుతున్నాయి. ఇప్పటి గ్లోబలైజేషన్ అర్థంకావాలంటే దీనికంటే ముందు మనుషులను ప్రభావితం చేసిన ఆరు గ్లోబలైజేషన్ల వ్యవహారాలను తెలుసుకోవాలి. మొత్తంగా సప్త ప్రపంచీకరణల మంచిచెడులను స్థూలంగా అర్థం చేసుకుంటేనే భవిష్యత్తు రూపురేఖలు బోధపడతాయి. వర్తమానంలో ఏ అడుగులు వేయాలో తెలుసుకోగలం. కొందరు గాఢంగా కోరుకుంటున్నట్లుగా ప్రపంచీకరణ రథచక్రాన్ని వెనక్కి మళ్లించటం సాధ్యమో, అసాధ్యమో తేలిపోతుంది. భౌగోళికంగా విడివిడిగా ఉన్న సమాజాల మధ్య వస్తువులూ, భావాలూ, సాంకేతిక పరిజ్ఞానాల మార్పిడులూ, మనుషుల రాకపోకలూ చరిత్ర పొడవునా ఏదో ఒకస్థాయిలో జరుగుతూనే ఉన్నాయి. అందుకే వస్తు, భావాల మార్పిడితో, మనుషుల రాకపోకలతో జన సమూహాల మధ్య సంబంధాలు బలంగా ఏర్పడటమే గ్లోబలైజేషన్ అని స్థూలంగా చెప్పుకోవచ్చు. అయితే అది అన్ని సందర్భాల్లోనూ ప్రశాంతంగా జరగలేదు. ఇచ్చిపుచ్చుకునే రీతిలో మొదలవ్వలేదు. యుద్ధాలు, ఆధిపత్యాలు, అణచివేతలు, కిరాతకాలతో గ్లోబలైజేషన్లు ముడిపడిపోయాయి. రక్తాలూ, కన్నీళ్లతోనే దాని చరిత్ర తడిసింది. సుదీర్ఘ దృష్టితో చూస్తే మానవ సమాజాలన్నీ కాలక్రమంలో ప్రగతిమెట్లు ఎక్కినట్లు కనపడతాయి. కానీ ప్రతి ప్రగతిమెట్టు కిందా కొందరు నలిగిపోయారు. విజేతలూ, పరాజితులూ లేకుండా గ్లోబలైజేషన్ లేదు. సప్తప్రపంచీకరణల్లో ఈ రెండు సమూహాలూ ఉన్నాయి. వేల సంవత్సరాల చరిత్రలో ప్రపంచీకరణలు అనదగిన పరిణామాలను విడివిడిగా వివరించే రచనలు బోలెడు ఉన్నాయి. వాటికి భిన్నంగా ప్రపంచీకరణను ఏడుయుగాలుగా (ద ఏజెస్ ఆఫ్ గ్లోబలైజేషన్) వర్గీకరించి బాగా ప్రాచుర్యంలోకి తీసుకువచ్చింది ప్రముఖ అమెరికన్ ఆర్థికవేత్త జఫరీ డి.శాక్స్ అనే చెప్పుకోవాలి. ఏడు గ్లోబలైజేషన్లలో మొదటిది పాతరాతియుగం, రెండోది కొత్తరాతియుగం... మూడోది గుర్రాల యుగం. నాలుగోది సంప్రదాయ (క్లాసికల్) యుగం. అయిదోది సముద్రాన్వేషణ యుగం. ఆరోది పారిశ్రామిక యుగం. ఏడోది డిజిటల్ యుగం. పాతరాతియుగంలో మానవసమూహాలు ఆహార అన్వేషణ కోసం ఒకచోట నుంచి ఇంకోచోటికి వెళ్లటం చాలా సాధారణం. ఆ క్రమంలోనే కొత్త వాతావరణ పరిస్థితులనూ, కొత్త జంతుప్రపంచాన్నీ, కొత్త సూక్ష్మక్రిములనూ, కొత్త వైరస్‌ల లోకాన్నీ ఎదుర్కొన్నారు. వాటి ప్రభావానికీ గురయ్యారు. వారికి తారసపడ్డ నియాండర్తల్, డెనిసోవన్స్ లాంటి పురాతన మానవ జాతులు కొన్ని అంతరించిపోయాయి.

కొత్తవారితో యుద్ధాలూ, కొట్లాటలూ జరిగాయి. బతికిబట్టకట్టిన వారితో క్రమేపీ సాంస్కృతిక, శారీరక సంపర్కాలూ జరిగాయి. క్రీస్తుపూర్వం 70వేల సంవత్సరాల నుంచి 10,000 సంవత్సరాల వరకూ అంటే 60 వేల ఏళ్లు మనుషులు రాతి ఆయుధాలతో కొత్త ప్రాంతాలకు సంచరిస్తూనే ఉన్నారు. అప్పుడే ఒక విచిత్రం జరిగింది. మానవప్రమేయం లేకుండానే జరిగిన ఒక పరిణామం రెండో గ్లోబలైజేషన్‌కు కారణమైంది. క్రీస్తుపూర్వం 10,000 ఏళ్ల నాటికి మంచుయుగం ముగిసింది. వాతావరణం వేడెక్కింది. వ్యవసాయానికి అనువైన పరిస్థితులు ఏర్పడ్డాయి. జంతువులను మచ్చికచేసుకోవటం మొదలైంది. ఆహార అన్వేషణ పోయి ఆహార ఉత్పత్తి మొదలైంది. స్థిరనివాసం కోసం గ్రామాలు ఏర్పడ్డాయి. శ్రమవిభజన సర్వసామాన్యమైంది. దీన్నే కొత్తరాతి యుగంగా పిలిచారు. ఇది ఏడువేల ఏళు (క్రీస్తుపూర్వం 10,000 నుంచి 3,000 వరకూ) కొనసాగింది. సుదూరప్రాంతాలతో వ్యాపారాలు కూడా మొదలయ్యాయి. గ్రామాల మధ్య వస్తుమార్పిడులూ సాధారణమయ్యాయి. వ్యవసాయ గ్రామాలు విస్తరిస్తున్న కొద్దీ ఆదిమతెగలతో యుద్ధాలూ మొదలయ్యాయి. మార్పును అంగీకరించకుండా పాతజీవితాన్ని అంటిపెట్టుకున్న తెగలు ఆ యుద్ధాల్లో అంతరించటమో, దూర ప్రాంతాలకు తరలివెళ్లటమో జరిగింది. కొత్త జీవితాన్ని అంగీకరించిన తెగలు వ్యవసాయాన్ని నేర్చుకుని గ్రామాల్లో కుదురుకున్నాయి. రాగి, కాంస్యం లాంటి లోహాల వాడకంతో సమాజం కొత్త మలుపు తిరిగిందని మనందరమూ భావిస్తాం. కానీ వాటి కంటే గుర్రాలను మచ్చికచేసుకోవటంతోనే ప్రపంచీకరణ మూడో యుగం మొదలైందని శాక్స్ కొత్త ప్రతిపాదన చేశారు. ఆ అశ్వయుగం క్రీస్తు పూర్వం 3000%-%1000 వరకూ అంటే రెండువేల ఏళ్లు కొనసాగింది. దీని అర్థం తదనంతర కాలంలో గుర్రాల పాత్ర తగ్గిందని కాదు. వేరే ఇతర పరిణామాలకు ప్రాధాన్యం లభించింది. అశ్వయుగంతో రథాలు వాడుకలోకి వచ్చాయి. గుర్రాలపై సవారీ మొదలైంది. సుదూర ప్రాంతాల మధ్య సమాచార సౌకర్యాలు మెరుగుపడ్డాయి. నేలను దున్నటంలో గుర్రాలు కీలకపాత్రను పోషించాయి. ఇక గుర్రాల ప్రవేశంతో యుద్ధరీతులే మారిపోయాయి. తెగల పెద్దల పెద్దరికం స్థానంలో రాజులు వచ్చి రాజ్యాలు ఏర్పడటంలో గుర్రాలు కీలకపాత్రను పోషించాయి. మంచి గుర్రాలు అందుబాటులో ఉన్న రాజ్యాలు ఇతర ప్రాంతాల మీద ఆధిపత్యాన్ని సంపాదించాయి.

గుర్రాలతోనే గ్రామాలపై ప్రభుత్వాలు అదుపుఆజ్ఞలను సాధించగలిగాయి. క్రీస్తుపూర్వం 1000 ఏళ్ల నుంచి క్రీస్తుశకం 1500 దాకా కొనసాగిన సంప్రదాయ యుగంలో రాజ్యాలూ సామ్రాజ్యాలూ విజృంభించాయి. ఇప్పుడు ప్రపంచంలో ప్రబలంగా ఉన్న మతాలన్నీ ఈ యుగంలో పుట్టి, బలపడి, విస్తరించినవే. తత్వశాస్త్రాలు, రాజకీయ సిద్ధాంతాలు అప్పుడే తలెత్తాయి. రాజరికాలు నిలదొక్కుకునేందుకు అవి ఎంతగానో తోడ్పడ్డాయి. రాజులు దైవాంశసంభూతులనే భావాలకు ప్రాచుర్యం అలాగే వచ్చింది. సామ్రాజ్యాలతో విడివిడి సమాజాల మధ్య సంబంధాలు బలపడి సంస్కృతులు విపరీతంగా ప్రభావితం అయ్యాయి. మధ్యప్రాచ్యంలో పుట్టిన క్రైస్తవం యూరప్ అంతటా విస్తరించటమూ అందులో భాగమే. ఇస్లాం ఆసియా, ఆఫ్రికాలకు శరవేగంగా పాకింది. బౌద్ధం భారత్‌ను దాటి తూర్పు, ఆగ్నేయాసియాలను విపరీతంగా ప్రభావితం చేసింది. సముద్రయాన యుగంలో (1500%-%1800) యూరప్ దేశాలు అమెరికా ఖండాన్ని కనుగొనటమే కాదు ఆసియా, ఆఫ్రికా దేశాలపై ఆధిపత్యాన్ని సాధించాయి. బానిసలుగా లక్షలాది ఆఫ్రికన్లను అమెరికాకు తరలించారు. ఖండాతర యుద్ధాలు మొదలయ్యాయి. యూరోపియన్లు అంటించిన జబ్బులతో, చేసిన యుద్ధాలతో అమెరికా ఖండంలో స్థానికజాతులన్నీ అంతర్ధానమైపోయాయి. బలవంతపు వ్యాపారలావాదేవీలు అన్నిచోట్లా మొదలయ్యాయి. చైనా, భారత్ లాంటి సుదీర్ఘ నాగరికత గల దేశాల ప్రాబల్యం క్షీణించింది. తుపాకీ, మరఫిరంగులు, శతఘ్నుల ధాటికి ఆసియా, ఆఫ్రికాలు కకావికలయ్యాయి. పారిశ్రామిక యుగంతో (1800%-%2000) ప్రపంచమే కుగ్రామంగా మారిపోయింది. బొగ్గు వినియోగంతో మొదలైన పారిశ్రామిక విప్లవం ఆవిరియంత్రంతో వడివడిగా అడుగులు వేసి.. మోటారు వాహనాలు, కరెంటు, రైళ్లు, విమానాలు, టెలిఫోన్లు, అత్యాధునిక యుద్ధ ఆయుధాల వినియోగంతో ప్రపంచ చిత్రాన్నే మార్చివేసింది. రెండు వందల ఏళ్ల చరిత్రలో రెండు దేశాలకు (బ్రిటన్, అమెరికా) అది ప్రపంచ ఆధిపత్యాన్ని కట్టబెట్టింది. దానికి వ్యతిరేకంగా ఉద్యమాలు తలెత్తాయి. వలసపాలనలు అంతమయ్యాయి. ఆ రెండు వందల ఏళ్లలోనే ప్రపంచ జనాభా విపరీతంగా పెరిగింది. దేశాల మధ్య అసమానతలు గతంలో ఎన్నడూ లేనంతగా తలెత్తాయి. పర్యావరణ విధ్వంసమూ పతాకస్థాయికి చేరింది. 2000 సంవత్సరం నుంచి ఇప్పటి వరకూ ఉన్నది డిజిటల్ యుగం. కంప్యూటర్లు, ఇంటర్‌నెట్, మొబైల్స్, కృత్రిమమేధతో దేశాల మధ్యా, దేశాల లోపలా సంబంధాలు, పరస్పర ఆధారితాలు పెరిగిపోయాయి. బొగ్గు స్థానంలో సౌర, పవన విద్యుత్తు ప్రాధాన్యం పెరుగుతోంది. ఏ దేశమూ మరో దేశంపై ఆధారపడకుండా మనగలిగే పరిస్థితి వచ్చేసింది. ఏకదేశ ఆధిపత్యానికీ కాలం చెల్లుతోంది. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాల మీద గుత్తాధిపత్యం కొనసాగించే పరిస్థితి కనపడటం లేదు. అమెరికాను అన్నింటా సవాల్ చేస్తున్న చైనా పురోగతే దీనికి నిదర్శనం. ప్రపంచంపై ఆధిపత్యాన్ని చెలాయించిన అమెరికా, బ్రిటన్‌లకు ఉన్న అనుకూల పరిస్థితులు చైనాకు ఎన్నడూ లేవు. దోపిడీ చేయటానికి బ్రిటన్‌లాగా వలసరాజ్యాల్లేవు. అమెరికాకు లభించిన ఆఫ్రికా బానిసల శ్రమ చైనాకు లేదు. విలువైన వనరులున్న సువిశాల భూభాగాన్ని స్థానిక జాతుల నుంచి అమెరికాలాగా దక్కించుకునే అవకాశమూ రాలేదు. అయినా చైనా అమెరికాను అన్నింటా దాటిపోయే పరిస్థితే కనిపిస్తోంది. ఏడో ప్రపంచీకరణ యుగం అంతులేని సంపదను సృష్టిస్తోంది. అదే సమయంలో ఆదాయంలో తీవ్ర అసమానతలు, పర్యావరణ విధ్వంసం, అణ్వస్త్ర యుద్ధభూతం అనేవి తీవ్ర అస్థిరతకు కారణం అవుతున్నాయి. ప్రపంచాన్ని ప్రమాదం అంచున నిలబెడుతున్నాయి. వీటిని పరిష్కరించగలిగిన స్థాయిలో సామాజిక, వైజ్ఞానిక అవగాహనా సంపద మనకుంది. ధనిక వర్గాల మితిమీరిన స్వార్థం, లాభకాంక్షలు ఆ సంపదను ఉపేక్షిస్తే భవిష్యత్తు అగమ్యగోచరమే! ప్రపంచీకరణ రథాన్ని వెనక్కితిప్పలేం. కానీ నిర్లక్ష్యం వహించి, యథాతథస్థితిని కొనసాగిస్తే దాని రథచక్రాల కింద అందరమూ నలిగిపోయే ప్రమాదాన్నీ కొట్టేయలేం!

# పేరుమార్పుతో సరా

వలసపాలనాకాలపు వాసనలను వదిలించుకొనే పేరిట కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. గవర్నర్ల అధికారిక నివాసం రాజ్‌భవన్ పేరును లోక్‌భవన్‌గా మార్చాలని కేంద్రం నుంచి సూచన పేరిట ఆదేశాలు అందడంతో రాష్ట్రాలు ఆ పనిలో ఉన్నాయి. పేరులో ఏమున్నది, మార్చితే పోయేదేమున్నది అనుకోవచ్చును గానీ, అంతా పేరులోనే ఉందని అనుకోబట్టే కేంద్రం ఈ పథకాన్ని ప్రకటించినమాట నిజం. పేరు మార్చినంతనే ప్రయోజనం లేదు, పేరు కాదు, ముందు బుద్ధి మారాలి, మీ తీరుమారాలి అని తమిళనాడు పాలకుడు స్టాలిన్ వంటివారు గిల్లుతున్నారు కానీ, పేరు మార్పుతో తమకు మరింత మన్నన దక్కుతుందని, రాజకీయ పెన్నిధి సమకూరుతుందని బీజేపీ నమ్ముతోంది. కొత్త నామఫలకం తీర్చిదిద్దిన ఆ భవనంలో ఇకముందు కూడా ఉండేది, ఉండబోయేది ఆ గవర్నరే. మారింది నివాసం పేరే కానీ ఆ వ్యవస్థ కాదు. గవర్నర్ వ్యవస్థే బ్రిటిష్ వలసపాలనా కాలం అవశేషం. బ్రిటిష్‌కాలంలో గవర్నర్లంటే అధికారం, అహంకారం, అణచివేత, అమానుషత్వాల కలబోత. ఆ వ్యవస్థను మనం ఇంకా కొనసాగించుకుంటూ, మరోపక్క కేవలం పేరుమార్చడం ద్వారా అది ప్రజలపక్షమని సందేశం ఇవ్వదల్చుకున్నట్టు ఉంది. రాజ్ స్థానంలో లోక్ అనడం ద్వారా దీనిని జనభవనంగా జనులందరూ విశ్వసించాలని కేంద్రం ఆలోచన కావచ్చు. బాగానే ఉంది కానీ, జనంతో ప్రత్యక్ష సంబంధం లేని, వారు నేరుగా ఎన్నుకోని, ఇంకా చెప్పాలంటే ప్రజలకు పరిచయం కూడా లేని గవర్నర్ అధికారిక నివాసాన్ని ప్రజాభవనంగా నామకరణం చేయడంలో ఔచిత్యమేమిటని లోకుల అనుమానం. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఇష్టాయిష్టాలకు అనుగుణంగా, తమకు నచ్చినవారిని, సైద్ధాంతికంగా తాము మెచ్చినవారిని ఈ పదవిలో నియమిస్తుంది. వారు మేధావులు కావచ్చు, సకలవిద్యాపారంగతులు కావచ్చును కానీ, ప్రధానంగా ప్రధాని ఎంపికలో తమ మాట వినే లక్షణం పనిచేస్తుంది. ఆయన సూచనమేరకు రాష్ట్రపతి వద్దు కాదు లేదు వంటి సంశయాలకు తావు ఇవ్వకుండా ఆ నియామకాలు జరుపుతారు. రాష్ట్రపతికి నచ్చినంతకాలం గవర్నర్లు పదవిలో ఉంటారు తప్ప, ప్రజలు మెచ్చినంతకాలం కాదు. తన నియామకంతో సంబంధంలేని ప్రజలకు సహజంగానే గవర్నర్ జవాబుదారీ కాదు. వారు తనకు ఓటువేయరు కనుక, నేరుగా బాధ్యత వహించాల్సిన బాధ కూడా లేదు. ఆయన జవాబు చెప్పుకోవాల్సింది రాష్ట్రపతికీ, కట్టుబడాల్సింది రాజ్యాంగానికే. ప్రజలు ఎన్నుకొనే పార్టీలు, అవి ఏర్పాటు చేసే ప్రభుత్వాలు, మంత్రివర్గాలు మాత్రం ప్రజలకు తలవంచాలి, శాసనసభకు జవాబు చెప్పుకోవాలి, ప్రజాభీష్టానికి తలొగ్గాలి. కేవలం సమన్వయకర్తగా, కేంద్రం దూతగా, నామమాత్రపు పాలకుడుగా ఉంటున్న గవర్నర్ ఇంటిని జనభవనం అనడం జనానికి సరైనదిగా కనిపించడం లేదు. విపక్షాల విమర్శలను అటుంచితే, కేంద్రం ప్రతిపాదించిన ఈ మార్పుకు పౌరసమాజం నుంచి, సామాన్యజనం నుంచి సానుకూల స్పందన రాకపోవడానికి కారణం గవర్నర్ వ్యవస్థ పనితీరు. అస్మదీయులే గవర్నర్లుగా నియమితులవుతారు కనుక డబుల్ ఇంజన్ సర్కార్లకు ఏ సమస్యా రాకపోవడం సహజం. కానీ, విపక్షపార్టీల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో గవర్నర్లు మరొక ప్రత్యామ్నాయ పాలనావ్యవస్థగా తయారై, ఎలా వ్యవహరిస్తున్నారో చూస్తున్నాం. తమిళనాడు నుంచి పశ్చిమబెంగాల్ వరకూ గవర్నర్లు తామే ప్రతిపక్షంగా, ప్రతిపక్షనాయకుడిలాగా వ్యవహరిస్తూ, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను విమర్శించడం, ఘర్షణపడుతూండటం, బిల్లులను తొక్కిపెట్టి, ఎటూ తేల్చకుండా వదిలేసి పాలనను స్తంభింపచేయడం గమనిస్తున్నాం. 'రాజ్' అన్నది రాజరికాన్నో, బ్రిటిష్ రాజ్యాన్నో ప్రతిబింబిస్తున్నదని, గవర్నర్‌ను అలా చూడటం, ఆయన నివాసాన్ని రాజభవనం అనడం తగదని కేంద్రం అనుకుంటున్నందుకు సంతోషించాల్సిందే. అది పాలకుడి భవనం కాదు, ప్రజల భవనమనీ, ప్రజాసేవకుడి భవనమనీ కేంద్రం సందేశాన్ని ఇవ్వదల్చుకున్నందుకు మెచ్చాల్సిందే. తదనుగుణంగా ఈ అమృతభారతంలో గవర్నర్ వ్యవస్థను ప్రజానుకూల, ప్రజాకేంద్రిత వ్యవస్థగా సరిదిద్దాలి. గవర్నర్ అధికారాలు, విధులు, బాధ్యతల్లో మార్పులేవీ లేకుండా, వారి వ్యవహారశైలి అలాగే కొనసాగుతూంటే, కేవలం ఇంటిపేరుకు జనాన్ని తగిలించినమాత్రాన వారు పండుగ చేసుకోలేరు. 'లోక్‌భవన్' అన్నందుకు ఆ మార్పు కనబడాలి.

# హామీ ఇచ్చారు నెరవేరుస్తారా

గత సాధారణ ఎన్నికల సమయంలో రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాజంపేట బహిరంగ సభలో హామీ ఇచ్చారు.


ఇప్పుడు వారు ముఖ్యమంత్రిగా, ఉప ముఖ్య మంత్రులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అత్యంత క్లిష్టమైన సూపర్ సిక్స్ హామీలనే స్వల్ప వ్యవధిలో నెరవేర్చిన వీరు, ఈ హామీని కూడా కచ్చితంగా నెరవేరుస్తారని రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలలో గంపెడు ఆశలు రేకెత్తాయి. కానీ ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు పరిశీలిస్తే వారికి మళ్లీ ఆశాభంగం కలిగేటట్లు కనిపిస్తోంది. చరిత్రాత్మకంగా, మౌలికవసతుల పరంగా, నైసర్గికంగా జిల్లా కేంద్రానికి అన్ని అర్హతలు కలిగిన రాజంపేట... గత పాలకుల నిర్లక్ష్యానికి గురైంది. గతంలో జగన్మోహన్‌రెడ్డి రాజంపేటకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ మంజూరు చేస్తున్నట్లు ముఖ్య మంత్రి హోదాలో ప్రకటించి, జీఓ కూడా విడుదల చేశారు. కానీ కొద్ది రోజులకే ఆ మెడికల్ కాలేజీని మదనపల్లికి తరలించారు. దానికి ప్రతిగా రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తామని వైసీపీ ప్రజాప్రతినిధులు ప్రజలకు కంటి తుడుపు మాటలు చెప్పారు. కానీ సుదూర ప్రాంతమైన రాయచోటిని జిల్లా కేంద్రం చేసింది వైసీపీ ప్రభుత్వం.



## బాలీవుడ్ బాట పట్టిన మీనాక్షి

హిట్ 2, లక్కీభాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం, అనగనగా ఒక రాజు చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన మీనాక్షి చౌదరి బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధమైంది. అక్షయ్‌కుమార్ కథానాయకుడిగా రాజ్ శాండిల్య దర్శకత్వంలో రూపొందుతోన్న 'భాగమ్ భాగ్ 2'లో ఈ ముద్దుగుమ్మ కథానాయికగా ఎంపికైంది. గతంలో వచ్చిన సూపర్‌హిట్ కామెడీ మూవీ 'భాగమ్ భాగ్'కు ఈ సినిమా సీక్వెల్ కావటం విశేషం. తొలి భాగం తరహాలోనే పక్కా కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందనున్నదని, మీనాక్షి కెరీర్‌లో ఓ మైలురాయిగా ఈ సినిమా నిలువనున్నదని బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఈ నెలలోనే షూటింగ్ ప్రారంభించి, ఈ ఏడాది చివరిలో సినిమాను విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. మనోజ్ బాజ్‌పాయ్, అయేషాఖాన్ ఇందులో కీలక పాత్రధారులు.

## 'కల్కి 2'కు సర్వం సిద్ధం?



'కల్కి 2898ఏడీ' చిత్రం పానిండియా స్థాయిలో సృష్టించిన సంచలనం ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు పన్నెండొందల కోట్లు వసూలు చేసి ప్రభాస్ స్టామినా ఏంటో మరోసారి రుజువు చేసిందీ సినిమా. ఇప్పటివరకూ వచ్చిన ఫ్రాంచైజీల్లో తొలి పార్ట్‌కు ఇంత వసూళ్లు రావడం 'కల్కి 2898ఏడీ' విషయంలోనే జరిగింది. ప్రస్తుతం ఈ సినిమా సెకండ్ పార్ట్ కోసం ఆడియన్స్ ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ సెకండ్ పార్ట్‌కు సంబంధించిన కొంత ఫుటేజ్ ఇప్పటికే సిద్ధంగా ఉందని, మిగతా షూటింగ్‌కు ఎక్కువ సమయం పట్టదని గతంలో మేకర్స్ ప్రకటించారు. మరి ప్రభాసేమో ఫౌజీ, స్పిరిట్ షూటింగుల్లో బిజీగా ఉన్నారు. అందుకేనేమో.. అమితాబ్‌తో షూటింగ్ మొదలుపెట్టబోతున్నారు 'కల్కి 2' యూనిట్. ఇది నిజంగా డార్లింగ్ అభిమానులకు శుభవార్తే. ప్రస్తుతం 'కల్కి 2' పనిమీద బిగ్‌బీ హైదరాబాద్‌లోనే ఉన్నారు. త్వరలోనే ఆయన మళ్లీ అశ్వత్థామగా మారబోతున్నారు. ఇంకొన్ని రోజుల్లోనే షూటింగ్ మొదలుకానుంది. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్ లేని సీక్వెన్స్‌ని షూట్ చేస్తారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానున్నది.

## ఓ హింసాత్మక ప్రపంచం



ఈ ఏడాది ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' ఒకటి. 'కేజీఎఫ్'ఫేం యష్ కథానాయకుడిగా నటిస్తూ వెంకట్ కె.నారాయణతో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రానికి గీతూ మోహన్‌దాస్ దర్శకురాలు. కియారా అద్వానీ, నయనతార, రుక్మిణీవసంత్ కథానాయికలు. హ్యూమా ఖురేషి, తారా సుతారియా కీలక పాత్రధారులు. ఇటీవల విడుదలైన గ్లింప్స్ దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అలాగే సినిమాపై అంచనాలను కూడా పెంచింది. తాజాగా శుక్రవారం ఈ సినిమా టీజర్‌ని విడుదల చేశారు. ఓ కొత్త హింసాత్మక ప్రపంచాన్ని ఈ టీజర్ ఆవిష్కరించింది. సర్కస్ వాతావరణం, తూర్పు ఆసియా శైలిని గుర్తు చేసే ప్రపంచం ఇలా వివిధ కాలాల్లో కథ ప్రయాణిస్తున్నట్టు టీజర్ చెబుతున్నది. ఇందులో యాక్షన్ సన్నివేశాల్లో హింస ఎక్కువగా కనిపిస్తున్నా.. అంతర్గతంగా ఏదో లోతైన భావాన్ని ఆ హింస ఆవిష్కరిస్తున్నది. టేకింగ్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ, నటీనటుల శక్తివంతమైన నటన ఈ టీజర్‌కు హైలైట్స్. ఇందులో హీరో యష్ ఓ విపత్తులా కనిపిస్తున్నాడు. రూపం, లోతైన హావభావాలు పాత్రలోని తీవ్రతను, ఉద్వేగాన్ని తెలియజేస్తున్నాయి. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో ఈ సినిమా విడుదల కానున్నది.

## ఇండో అమెరికన్ మూవీలో..

వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ నటిగా దూసుకుపోతున్నది బెంగళూరు భామ ప్రియమణి. 'ఫ్యామిలీమ్యాన్' సిరీస్ బాలీవుడ్‌లోనూ ప్రియమణికి మంచిపేరు తెచ్చిపెట్టింది. ఆమె కీలక పాత్ర పోషించిన విజయ్ 'జననాయగన్' చిత్రం త్వరలో విడుదల కానున్నది. ఇదిలావుంటే.. అత్యంత భారీ స్థాయిలో నిర్మించనున్న ఓ ఇండో అమెరికన్ ప్రాజెక్ట్ కోసం ఓ ప్రముఖ హాలీవుడ్ నిర్మాణ సంస్థ ఇటీవలే ప్రియమణిని సంప్రదించారు. అందులోని కీలక పాత్రకోసం ప్రియమణిని ఎంపిక చేసుకున్నారు. హర్ష్ మహాదేశ్వర్ దర్శకత్వం వహించనున్న ఈ చిత్రం.. ఇండో అమెరికన్ సంస్కృతుల నేపథ్యంలో ఒక వలస కుటుంబం కొనసాగించే సున్నితమైన భావోద్వేగ ప్రయాణమని తెలుస్తున్నది. ప్రముఖ బాలీవుడ్ నటుడు మోహిత్ రైనా ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఇతర వివరాలు తెలియాల్సివుంది.

